
# —ఎవరుని?—



ఇచ్ఛాపురపు రామచంద్రం

కాంచనకు కళ్ళు రాబోతున్నాయి.

అవును. ఆమె పద్దెనిమిదో ఏట — ఎట్టకేలకు ఆమెకు చూపొస్తోంది. ఆ కుటుంబానికి అది చాలా గొప్ప విషయం. అట్లాంటి మయిన సంసారి కాంచనకి కళ్ళొచ్చేస్తే ఎంత బావుండునని ఆ ఇంటివాళ్ళంతా ఎన్నోసార్లు అనుకునేవారు. వాళ్ళ చిరకాల కోరికా నెరవేరబోతోంది. కాంచన కళ్ళ కట్లు విప్పుతారు కొన్ని నిముషాల్లో — ఆపరేషన్ గదిలో.

ఇవతలి చిన్న హాలులో అందరూ ఆత్రంగా కాస్తున్నారు క్షణాలు లెక్కపెడుతూ. అసలే చాలా అందమైన కాంచనకి కళ్ళు కూడా వచ్చేస్తే ఇంకెంత బావుంటుందో!

డాక్టర్ వచ్చాడక్కడికి. అందరూ లేచి నిలబడి పోయారు.

"కూర్చోండి. మీకో చిన్న విషయం చెబుదామని వచ్చాను. కాసేపట్లో కాంచనకి కట్లు విప్పేస్తాం. ఆమె మెల్లగా చూడగలగటం ప్రారంభిస్తుంది. ఆమె మొట్టమొదట ఎవరిని చూడాలనుకుంటుందో — అతన్ని పిలుస్తాను. వాళ్ళే ఆ గదిలోకి వచ్చి ఆమెను కలవాలి. అంతేకాని అందరూ ఒక్కసారిగా వచ్చి ఉక్కిరి బిక్కిరి చేసెయ్యకూడదు. ఏం?" చిరునవ్వు నవ్వి తలుపు వేశాడు.

డాక్టరు లోపలి గదిలోకి వెళ్ళిపోయాడు.

ఇవతలి గదిలో ఎవరికి వారే నిశ్శబ్దంగా ఉండిపోయారు. అందరి ముందు ఒకే ప్రశ్న. కాంచన తొలిసారి ఎవరిని చూడాలని కోరుకుంటుంది?

ఇంకెవరిని? నన్నే. నేను దాని కన్నతల్లిని. నవ మాసాలూ మోసి పెంచాను. కళ్ళు లేక పోయినా కంటికి రెప్పలా కాపాడాను. ప్రపంచంలో తల్లికంటే మిన్న అయినది వేరేగా ఉండటం కాంచనకి తెలియదా? తప్పకుండా తనే ముందు చూస్తుంది పిచ్చితల్లి— పిలుపు రాగానే వెళ్ళడానికి సంసిద్ధురాలై ఎదురు చూడసాగింది. సరిగ్గా అదే క్షణంలో దశరథ రామయ్య మునిముసి నవ్వులు నవ్వుకున్నాడు. తన అమ్మాయి సంగతి తనకి, తన సంగతి అమ్మాయికీ బాగా తెలుసు. కాంచనని చాలాకాలం వరకూ తన ఒళ్ళోనే ఆట లాడించే వాడు. గుర్రం ఎక్కించుకునే వాడు. కమ్మని కథలు చెప్పేవాడు. అవన్నీ మరచిపో గలిగిన విషయాలు కావే. అదీకాక — ఆడ పిల్లకి తండ్రి మీద ఎక్కువ ప్రేముంటుం దంటారు. నిశ్చయంగా తన బంగారు తల్లి మొట్ట మొదటి సారిగా తననే చూడాలనుకుంటుంది తప్పకుండా. ఒక్కసారి కొంచెం సవరించి కంఠం సవరించుకొని మెడమీద కండువా సర్దుకున్నాడు.

శ్యామల తల దించుకుని గర్వంగా చూస్తూ లోలోనే ముసిముసి నవ్వులు నవ్వుకుంటుంది డాక్టర్ మాటలు విన్నప్పటి నుంచి. కాంచన చూపు రాగానే తన కోసమే చూడా లనుకుంటుంది తను ఆదెకి అక్క. చెల్లెలికి చూపు లేకపోయినా తను దానితో ఆడుకునేది. పాటలు పాడేది. చెయ్యి పట్టుకుని సాయంత్రం షికారు తీసుకు వెళ్ళేది. దానికి చదువు చెప్పేది. ఒకటేమిటి? అన్నీను. ఇద్దరూ ఎంతో కలిసి మెలిసి ఉండేవారు. ఎప్పుడూ విడిపోకుండా కలిసే ఉండేవారు. చెల్లికి బాబాయి వ్యవహారాలు ... బట్టలు వేయడమూ అన్నీ తనే. కాంచన—తొలిసారిగా తన కాబోయే మరదలిని చూస్తుంది. చిగురించిన వాత్సల్యంతో ఆ పాపాయిని కొత్త వేడుకగా చూస్తున్నాడు రఘు.—బె...

గాలి. అలసి సొలసి దీనంగా కనబడుతోంది కొట్టుకుంటున్నట్లు. కాంచనకి కళ్ళు వచ్చేది తను. తన ఉద్యోగంలో చేరగానే కాంచనకు దృష్టి రావడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఆమెను డాక్టర్ల దగ్గరకు తీసుకు వెళ్ళింది తను. ఆపరేషన్లకి

మందులకి అన్నిటికీ డబ్బు ఖర్చు చేసిన. వాడు ఉం తూ నంసరి కాలానికీ తెలుసు. ఆపరేషన్ థియేటరు లోకి వెళ్ళిపోయే ముందు — 'అన్నయ్యా! నాకు కళ్ళొంటూ వస్తే అది నీ చలవే!' అంది కాదాను. అన్నా, నాన్నా ఎవరూ చేయలేని సహాయాన్ని చేశావు అని. కాబట్టి కళ్ళు రాగానే అతని కాక మరెవరిని చూడా లనుకుంటుంది?

వీళ్ళ పరిస్థితికి చాలా దూరంగా ఆ హాలులో ద్వారం దగ్గర నిలబడి నిరీక్షిస్తున్నాడు మురళి. ఏ క్షణంలో కాంచన నుంచి పిలుపు వస్తుందో అని ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నాడు. ఎం కాంచనని ప్రేమించాడు అనేకి చెప్ప లేక పోయిన విషయం ముందే. ఆ విశ్వాసం చెప్పేస్తే కాంచన మీంచి ఉంచ నిత్తగు పనేవ చుంటారు? ఆ మాటే చెప్పడానికో. ఉండు కాని ఏ ముంది?



'నువ్వు నిజంగా ఋషులవి బావా! తెలిసీ నా లాంటి గుడ్డిపూవుని స్వీకరించడానికి సిద్ధమవుతావా? నీది ఏకాల వ్రాసినది. నా కళ్ళు వస్తే నిను ఆమెకు వాగ్దానం చేశాడు. ఆమెనే పెళ్ళి చేసుకుంటాడట. ఆమె ఎంతో అందంగా ఉన్న అంగీకారమూ వచ్చింది. ఇలా జరిగాక ఆమె ఉండి కాక మరెవరిని చూడాలనుకుంటుంది? ప్రేమను మించిన దేముంటుంది?

కట్లు విప్పుతున్న డాక్టరు కూడా ఆలోచనలో పడుతుండగా ఓ ఉపాయం వెతికాడు.

ఈమెకు తనే ఆపరేట్ చేశాడు. ఆమెకు కావలసిన ధైర్యాన్ని తనే అందించాడు. తియ్యని మాటలు చెప్పాడు. ఆమెతో పరిచయం పెరిగింది ఆపరేషను మూలంగా. కాంచనకూ కూడా తనతో మాట్లాడాలనే ఉత్సాహం కలిగేది. ఒకటి రెండు సార్లు ఆమె అంది కూడా "అందరు డాక్టర్లు మీలాంటి మంచివారైనా, స్నేహంగా మాట్లాడే వారైనా అయితే ఆపరేషన్ అంటే ప్రజలకు భయం పోయి ఎదో అనుకుంటారనుకున్న విషయం అయిపోతుందేమో! మీరెంత మంచివారు డాక్టర్!" ఆమెకూ తనకూ మధ్య ఏదో తెలియని స్నేహం పెరిగిపోయింది ఇన్నాళ్ళలోనూ. ఏమో ఆమెకు దృష్టి తెప్పించిన వాడు తనే. ఆమె తొలిసారిగా తననే చూడాలనుకుంటుందేమో?

కట్లు విప్పడం పూర్తవుతోంది.

కాంచనకి కళ్ళు తెరవాలని ఎంతెంతో వ్యగ్రతగా ఉంది.

"కాంచనా!" పిలిచాడు డాక్టర్.

"ఊఁ!"

"కొన్ని నిమిషాల్లో నువ్వు చూడగలుగుతావ్."

"నిజం? థాంక్యూ వెరీ మచ్ డాక్టర్."

"నువ్వు రాగానే మొట్టమొదటిగా నువ్వెవరిని చూడాలనుకున్నావో చెబితే ఈ గదిలో వాళ్ళే ఉంటారు. ఎవరి పేరు చెప్పేస్తున్నావు, కాంచనా! కళ్ళు తెరుగానే ఏమీ కనబడదు వెంటనే. కంగారు పడకు. మెల్లగా చూడ గలుగుతావు. మొదట మసక మసకగా. తరవాత అస్పష్టతనుంచి కొంత స్పష్టత వేస్తుంది. అలాగ క్రమాభివృద్ధి కనిపిస్తుంది కంటి చూపులో. అర్థమైంది కదా?"

"ఊఁ" ఆమె గుండెలు వేగం పెంచుకోసాగాయి. తప్పదు. మనుషులు విషాదాన్నేకాదు, ఆనందాన్ని కూడా ప్రశాంతంగా ఎదుర్కోలేరు.

"నేను కొంచెం దూరంగా ద్వారం దగ్గర నిలుచుంటాను. నువ్వెవరిని రమ్మంటావో చెబితే వారు నీ ముందుంటారు. ఆత్రత కంగారు కూడదు. ప్రశాంతంగా ఉండు." ఆమెకు డాక్టర్ దూరంగా వెళ్ళినట్లు అతని అడుగుల చప్పుడే చెప్పింది.

ఆ గదికీ హాలుకీ మధ్య తలుపులు తీశాడు డాక్టర్. ఇప్పుడు హాలులో వాళ్ళకి కాంచన కనిపిస్తూనే ఉంది అటు తిరిగి.

"ఎవర్ని రమ్మంది డాక్టర్, నన్నేనా? నన్నేనా?" ఒక్కసారి అయిదు కంఠాలు ఆత్రంగా.

"ఇంకా చెప్పలేదు, చెబుతుంది. నిశ్శబ్దంగా ఉండండి."

వారు నిశ్శబ్దంగానూ, ప్రశాంతంగానూ ఉండ డానికి చాలా ప్రయత్నించవలసి వస్తోంది.



నీడ జాడ నీడ

ఫోటో — జి. వి. రామయ్య ( నిడదవోలు )

కాంచన తప్పకుండా తననే మొదటచూస్తుంది— ఎవరికి వారే సంబర పడుతున్నారు. ఆత్రతతో కొట్టుకు పోతున్నారు, కాంచన తొలి చూపు తన మీదే ప్రసరించాలని.

ఇదొక సరదా. ( బలహీనతా?) కొత్త పుస్తకం అట్టమీద పేరు రాయాలనీ, కొత్త సినిమా తొలి ఆట చూడాలనీ, కొత్త బట్ట తనే కట్టాలనీ, కొత్తదనంమీద కోరిక. తాజాతనం మీద తహతహ. వయసుకూడా జయించలేదేమో దీనిని! తొలిరేయికున్న ప్రాముఖ్యత మలి రేయికి లేదు. తొలిచూపు అపురూపం. తొలిచూపు అంతేనా! ఆ వ్యక్తులని చూస్తుంటే అంతే అనిపించక మానదు. కళ్ళు రాగానే ఆ కొత్త కళ్ళతో తొలిసారిగా చూడబడడంలో ఇంత థ్రిల్లుందా?! ఎంత చిత్రం!

"డాక్టర్!" మెల్లగా పిలిచింది కాంచన.

అతని ఆనందానికి మేర లేదు. ఎవరెస్టును తొలిసారి ఎక్కినట్లు గర్వంగా అటు వెళ్ళాడు.

"నేను వచ్చాను కాంచనా! కళ్ళు తెరువ్" అన్నాడు ఆమె ఎదుట నిలబడి.

"అది కాదు. క్షమించండి డాక్టర్! నా అమ్మ చిన్నప్పటినుంచీ నన్ను బంగారు బొమ్మా అనేది." కొంచెం దెబ్బతిన్నట్లు అయి— "మీ అమ్మగారిని పిలవనా?" అడిగాడు నీరసంగా.

అతన్ని వినిపించుకోనట్లే అందామె: "మా నాన్న నన్ను కన్నతల్లీ ... కామల పేరా... కాంచన మాలా అని ముద్దాడే వాడు. మా అక్కయితే చెప్పనే అక్కరలేదు. నాకు జడవేసి పూలు పెట్టి, నానా అలంకారాలూ చేసేది. చేసి — 'నువ్వు పుత్తడి బొమ్మవే చెల్లీ. ఎంత అందంగా ఉంటావో తెలుసా.' అనేది. మా అన్నయ్య ఎప్పుడూ నన్ను చిన్నారి చిట్టి పాప అనే పిలిచేవాడు. మురళీ అంటే మా బావ నన్ను ప్రేమించాడు. కళ్ళు లేకపోయినా నే నపరిమిత సౌందర్యవతినేనట. సుందరీ కాంచన సుందరీ అనే వాడు. నేను వీనస్ నట! అందుకే నన్ను పెళ్ళిచేసుకుంటా నన్నాడు."

నిసుగ్గా అన్నాడు డాక్టర్: "నువ్వు అందమైన దానివే. అందులో సందేహమేమీగా లేదు" ఆగి— "చెప్పు నువ్వు తొలిసారిగా ఎవరిని చూడాలని కోరుకుంటున్నావ్?" అడిగాడు. అతని కంఠంలో కొంచెం అసహనం. ఓటమి వల్ల కాబోలు ... చోటుచేసుకుంది.

"మీరు క్షమిస్తే ... డాక్టర్ ... నాకు అద్దం కావాలి!" అంది కాంచన మెల్లగా. "మొట్టమొదటి సారిగా నన్ను నేనే చూసుకోవాలనిపిస్తోంది."

అవాక్కయిపోయాడు డాక్టర్. కాంచన ఆడపిల్ల అనుకున్నా డప్రతిభుడై. ✱